## బీటీఏ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నెల్లూరు (టౌన్): దర్గామిట్టలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో బీటీఏ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మణిసుబ్బు, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్, గౌరవాధ్యక్షుడిగా చిన్నయ్య, గౌరవ సలహాదారుడిగా కృపాల్, అసోసియేట్ అధ్యక్షుడిగా అబ్దుల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాసులు నియమితులయ్యారు. అదనపు ప్రధాన కార్యదర్శిగా ఆనందరావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా వెంకట్రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాసులు, కోశాధికారిగా రియాజ్, ఆడిట్ సెక్రటరీగా కృష్ణ, ప్రచార కార్యదర్శిగా కిరణ్‌కుమార్, మహిళా కార్యదర్శిగా భాగ్యమ్మతో పాటు 17 మందిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా, 13 మందిని రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎంపిక చేశారు. అనంతరం వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, బీటీఏ అదనపు రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, పూర్వ జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి రమేష్, రాష్ట్ర కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరిపితే చర్యలు



నెల్లూరు రూరల్: బాల్య వివాహాల నిరోధక చట్టం, మానవ అక్రమ రవాణా నేరాలపై దేవరపాళెంలోని ఎస్టీ కాలనీలో అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హిమవతి మాట్లాడారు. బాల్య వివాహాలను జరిపితే కఠిన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సీఐ రామారావు ఎస్సై బ్రహ్మయ్య, ఏఎస్సై సతీష్, హెడ్‌కానిస్టేబుళ్లు శ్రీహరి, ప్రసాద్, కానిస్టేబుల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.10 లక్షల విరాళం



నెల్లూరు (దర్గామిట్ట): బుచ్చిరెడ్డిపాళెంలో కొలువైన కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.పది లక్షల విరాళాన్ని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. బుచ్చిరెడ్డిపాళెంలో ఇటీవల పర్యటించిన సమయంలో ఈ మొత్తాన్ని అందజేస్తానని ఆయన చెప్పారు. ఈ క్రమంలో ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును ఆలయ కమిటీకి ప్రతినిధులు వేమిరెడ్డి కోటారెడ్డి తదితరులు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కేతరాజు కేశవరావు, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, సెక్రటరీ బాలనరసింహారావు, గౌరవాధ్యక్షుడు టంగుటూరి మల్లికార్జునరెడ్డి, జాయింట్ సెక్రటరీ కాసా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరెళ్లొచ్చేలోపు ఇల్లు గుల్ల

- రూ.ఐదు లక్షల విలువజేసే బంగారు ఆభరణాల చోరీ

నెల్లూరు(క్రైమ్): దైవ దర్శనానికి ఇంట్లోని వారందరూ ఊరెళ్లారు. ఇదే అదునుగా భావించిన దుండగులు ఇంటిని కొల్లగొట్టి బంగారు ఆభరణాలు, నగదును దోచుకెళ్లిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. బాలాజీనగర్‌లోని లక్ష్మీనగర్ ఎక్స్‌టెన్షన్‌లో నివాసం ఉంటున్న రవీంద్ర తన కుటుంబసభ్యులతో కలిసి తిరుమలకు ఈ నెల తొమ్మిదిన వెళ్లారు. ఈ క్రమంలో ఇంటి తాళాలను గుర్తుతెలియని దుండగులు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువాను పగలగొట్టి అందులో ఉన్న 92 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.40 వేల నగదు, కొన్ని వెండి వస్తువులను అపహరించుకెళ్లారు. ఈ క్రమంలో ఇంటికి శుక్రవారం చేరుకున్న బాధితులు చోరీ విషయాన్ని నిర్ధారించుకొని బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రాములునాయక్ ఘటన స్థలానికి చేరుకొని చోరీ తీరును పరిశీలించారు. ఇన్‌స్పెక్టర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మర్యాదపూర్వకంగా..

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో స్క్వే మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహీం మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. స్క్వే రాష్ట్ర జట్టు జాతీయ క్రీడల్లో మొదటిసారి పాల్గొని పతకాలు సాధించడాన్ని మంత్రి అభినందించారు.





## అబుల్ కలామ్ ఆజాద్‌కు నివాళులు





నివాళులర్పిస్తున్న హరినారాయణన్, తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): దేశానికి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అందించిన సేవలు మరువలేనివని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి తన క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ శనివారం నివాళులర్పించారు.

నెల్లూరు(క్రైమ్): నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి నివాళులర్పించారు.

నెల్లూరు (వేదాయపాళెం): నగరంలోని ఆజాద్ సెంటర్‌లో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ అహ్మద్, హమీద్, సీపీఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జియా, షానవాజ్, షబ్బీర్, తజ్ముల్ హుస్సేన్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

- బాలాజీనగర్‌లోని ట్యాక్సీ స్టాండ్ వద్ద అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి రషీద్, జిల్లా కమిటీ సభ్యుడు రియాజ్, నగరాధ్యక్షుడు ఫయాజ్, నగర కమిటీ సభ్యులు ఇమ్రాన్, ఖాజా, ఉస్మాన్, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా నైపుణ్య వర్సిటీని ఏర్పాటు చేయరూ..

నెల్లూరు (టౌన్): నగరంలోని కస్తూరిదేవి బాలిక విద్యాలయాల ప్రాంగణంలో పొణకా కనకమ్మ మహిళా నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని పాఠశాలకు అనుబంధంగా ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త వసుంధర శనివారం ఒక ప్రకటనలో కోరారు. కస్తూరిదేవి విద్యాలయాల పేరుతో ఉన్న జీవీకే కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ కూర్పును కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## గ్యార్వీ షరీఫ్ నేడు

నెల్లూరు(బృందావనం): చిన్నబజార్‌లోని మసీద్ షెహన్‌షా ఖ్వాజాపీర్ దర్గా ఖాజాపీర్ మకాన్ అప్సర్‌ఘర్‌లో సున్నీ ఇజ్తేమా గ్యార్వీ షరీఫ్‌ను ఆదివారం నిర్వహించనున్నామని నిర్వాహకుడు బాబాసాహెబ్ బందనవాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి తరలిరావాలని కోరారు.

## రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రోలర్ స్కేటింగ్ జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని అసోసియేషన్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ప్రెసిడెంట్‌గా మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లుగా సమీర్ అలీ, హరిబాబు, కార్యదర్శిగా కామేష్, జాయింట్ సెక్రటరీగా రమేష్, ఈశ్వర్‌బాబు, కోశాధికారిగా సుధాకర్ శర్మ, ఈసీ మెంబర్లుగా భరద్వాజ, జితేంద్రను ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నేత శ్రీకాంత్, న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులు, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గురుప్రసాద్, డీఎస్ఏ ఫుట్‌బాల్ కోచ్ సాయిరామ్ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను డీసీసీబీ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కుమార్ పాల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కాకాణితో నగరంలోని ఆయన నివాసంలో కేక్‌ను కట్ చేయించారు. అనంతరం దీపావళి శుభాకాంక్షలను తెలియజేశారు. వివిధ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. బ్యాంక్ డీజీఎం మధుసూదన్‌రావు, నేతలు శ్రీహరి, గురునాథం, గౌస్‌బాషా, శివ, గున్నయ్య, వంశీరామ్, సాయి, చెంగయ్య, శ్రీను, సుకుమాన్, సుధాకర్, ఉదయ్‌కాంత్ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సామగ్రి పంపిణీ

నెల్లూరు(బారకాసు): పారిశుధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన యూనిఫారం, చెప్పులు తదితర సామగ్రిని 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. డివిజన్లోని మస్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీ వసితారాణి పాల్గొన్నారు.

## దీపావళి విజయాలు అందించాలి



ఆనం అరుణమ్మ

నెల్లూరు(పొగతోట): దీపావళి పండగ జిల్లా ప్రజలందరికీ విజయాలు అందించాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ కాంక్షించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో చీకట్లు తొలగి వెలుగులు నిండాలని కాంక్షించారు. కాలుష్య రహిత టపాసులనే కాల్చాలని, బాణసంచా కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## సుఖసంతోషాలతో జరుపుకోవాలి



అనిల్‌కుమార్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): దీపావళిని సుఖసంతోషాలతో జరుపుకోవాలని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కాంక్షించారు. ప్రజలకు దీపావళి శుభాకాంక్షలను తెలియజేశారు.

నెల్లూరు(బారకాసు): దీపావళి పండగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని మేయర్ స్రవంతి కాంక్షించారు. పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పేర్కొన్నారు.

- చీకట్లను తొలగించి సరికొత్త వెలుగులు ప్రసాదించే దీపావళిని ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఒక ప్రకటనలో కాంక్షించారు.

నెల్లూరు(దర్గామిట్ట): ప్రజలకు దీపావళి శుభాకాంక్షలను డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలియజేశారు.

## ఆహార పొట్లాల అందజేత

నెల్లూరు(బృందావనం): దీపావళిని పురస్కరించుకొని సుబేదారుపేటలోని మేరీనాయుడివీధిలో పేదలకు ఆహార పొట్లాలు, మిఠాయిలు, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఏవీకే ఫౌండేషన్ అధ్యక్షుడు అరిగెపూడి విజయ్‌కుమార్ సహకారంతో కేతా సుబ్బారావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్ పిలుపునిచ్చారు. పార్టీ కార్యవర్గ సమావేశాన్ని గాంధీనగర్‌లో శనివారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్రావ్ యాదవ్, నేతలు అల్లావుద్దీన్, లతారెడ్డి, రహంతుల్లా, ఆదినారాయణ, చాన్‌బాషా పాల్గొన్నారు.

## ఘనంగా రిట్రీట్



నెల్లూరు (బృందావనం): బాప్టిస్ట్ చర్చి డౌనీహాల్ వార్షిక స్త్రీల రిట్రీట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. దేవుని ఆగమనం అనే అంశంపై సికింద్రాబాద్ సెంట్రల్ బాప్టిస్ట్ చర్చి సహోదరి ఆలివ్‌బూన్ ప్రసంగించారు. ధ్యాన కార్యక్రమాన్ని హల్దా శ్యామ్‌సన్ నిర్వహించారు. బైబిల్ క్విజ్, పాటల పోటీలు, రాత పరీక్షలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. డౌనీహాల్ క్వైర్ ఆలపించిన భక్తిగీతాలు అలరించాయి. స్త్రీల సమాజ కార్యదర్శి అనితారాయ్, సంఘ కాపరి రెవరెండ్ శ్యామ్‌సన్ కుమార్, స్త్రీల సమాజ అధ్యక్షురాలు ప్రభావతిపాల్, కోశాధికారి రోజారాణి, చర్చి చైర్మన్ సురేంద్రబాబు, కార్యదర్శి గుర్రం అరుణ్‌కుమార్, ఎవాంజలిజమ్ డైరెక్టర్ గంటా జార్జ్ స్టీవెన్సన్, క్వైర్ డైరెక్టర్ బిల్లీ శ్యామ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలు ప్రారంభం



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): బుజబుజనెల్లూరులోని క్రీడా మైదానంలో అండర్ – 16 ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ పర్యవేక్షణలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నిఖిలేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. పోటీల్లో సౌత్, సెంట్రల్, నార్త్ జోన్లు తలపడనున్నాయని చెప్పారు. పోటీలు ఈ నెల 21 వరకు జరగనున్నాయని పేర్కొన్నారు. క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీవీఎస్ మూర్తి, సంయుక్త కార్యదర్శి మునిగిరీష్, ఏసీఏ సెలక్టర్ మలిరెడ్డి కోటారెడ్డి, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్వైజర్, మాజీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## వేతన సవరణ చేపట్టాలని వినతి



నెల్లూరు(వీఆర్సీసెంటర్): సహకార సంఘ ఉద్యోగులకు వేతన సవరణ చేపట్టాలని ఆలిండియా బ్యాంకింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ కోరారు. గాంధీబొమ్మ సెంటర్‌లోని డీసీసీబీలో ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మహాజన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. సహకార సంఘాల సిబ్బంది అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘురామ్, ఉపాధ్యక్షుడు రామానాయుడు, ఖాజామొహిద్దీన్, ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరపురంలో అన్నదానం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వెంకటేశ్వరపురంలో కొలువైన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అన్నదానాన్ని శనివారం నిర్వహించారు. కృష్ణారెడ్డి, శాంతి దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని జరిపారు.